# అమ్మకు కోపం వచ్చింది

ఇంటికి ఇంచుమించు పక్కనే ఆఫీసు కావడంవల్ల నాలుగున్నరకు వదలిపెడతారంటే నాలుగున్నరకే ఇంటిదగ్గరుంటాడు రాజారావు. కానీ ఆరోజు ఆఫీసులో ఏదో సైంటిఫిక్ ఫిల్ము చూస్తూండడంవల్ల ఇంటికి ఇరవై నిముషాలు ఆలస్యంగా వచ్చాడు. ఒక్కక్షణం ఆలస్యం కూడా భరించలేని వసుంధర అతడికోసం బాల్కనీలో క్షణమొక యుగంలా ఎదురుచూసి చూసి కొమ్మల గాలులు ఉసురుసురన్నా అలలు కొలనులో గలగలమన్నా భర్తే వచ్చాడనుకుని ఉలిక్కిపడుతూ— ఆలమందలు ఇళ్ళు చేరాయి, పక్షులు గూళ్ళు చేరాయి, నా భర్త తప్ప అందరూ ఆఫీసునుంచి ఇంటికి వచ్చారు అనుకుంటూ విషాద మనస్కురాలై దృష్టి మరల్చుకోవడం కోసం పడకగదిలోనికి వెళ్ళి ఏదైనా చదువుదామనుకుంది. ముందు పత్రికలు తీస్తే వాటిలో అక్షరాలు మరీ నలకల్లా ఉన్నాయనిపించి పెద్ద అక్షరాలుండే నవలలు చదవాలనుకుంది. యండమూరి నవల ఒకటి తీసి టైటిల్ చూడగానే భయపడింది. ఆ నవలను ఏకాగ్రతతో చదవాలి తప్పితే యథాలాపంగా చదివితే అర్థంకాదని ఆమెకు తెలుసు. అందుకని తర్వాత మల్లాది పుస్తకం తీసింది. ఇది సగంలో వదిలిపెట్టడం కష్టం—చదవడం మొదలుపెట్టేక ఆ ఏకాగ్రతను భంగం చేసుకోవాల్సి వస్తుందని భయపడింది. ఆటుపైన యద్దనపూడి నవల ఒకటితీసి ది అప్పటికే అయిదారుసార్లు చదివానని గ్రహించి ప్రక్కన పెట్టింది.

ఈలోగా రాజారావు జరిగిన ఆలస్యానికి భయపడుతూ వసుంధర అలకపాన్పు ఎక్కితే తానే మూడు వరాలు ఇవ్వాల్సి ఉంటుందో ఆలోచిస్తూ ఇల్లుచేరుకున్నాడు. బాల్కనీలో భార్య కనబడలేదు. అప్పుడతని భయం కోపంగానూ, చిరాగ్గానూ మారింది.

రాజారావుకూ, వసుంధరకూ పెళ్ళయి పదిహేడేళ్ళు దాటింది. పెళ్ళయినప్పట్నుంచీ కొనసాగుతున్న సంప్రదాయమేమిటంటే అతడు బయటకు వెడుతూంటే క్రింద పోర్షనైతే గుమ్మంలోంచీ, మేడ పోర్షనైతే బాల్కనీలోంచీ ఆమె వీడ్కోలు చెప్పాలి. ఇంట్లోకి వస్తున్నప్పుడు చూపులతోనే ఆహ్వానించాలి. ఆ ఆచారం ఏరోజు తప్పినా ఆ రోజు గొడవ తప్పదు.

భార్యను పంజాయిషీ అడగాలనుకుంటూ మెట్లెక్కి తన వాటా సమీపించి తలుపు తట్టాడు రాజారావు. ఆ శబ్దం వింటూనే వచ్చింది రాజారావేనని వసుంధర గ్రహించేసింది. వేలిముద్రలను బట్టి

వసుంధర

ఒక మనిషిని గుర్తించడంలో ఆ శాఖకు చెందిన నిపుణుడు పొరబడవచ్చు కానీ తలుపు తట్టిన చప్పుడును విని వసుంధర చిన్న పొరపాటుకూడా లేకుండా వచ్చింది పాలవాడో, పనిమనిషో, చాకలో, రాజారావో చెప్పగలదు.

"ఒరేయ్ బాబీ—వెళ్ళి తలుపు తియ్యి—" అంది వసుంధర.

అది వసుంధర చేసిన రెండో పొరపాటు. వాళ్ళు ఏలో ఉండకపోతే భర్త తలుపు తట్టగానే వసుంధరే స్వయంగా వెళ్ళి తలుపు తీయాలని బ్రిటిష్‌రాజ్యాంగం లాంటి నియమం ఉన్నదాయింట్లో!

అప్పటికి పిల్లలిద్దరూ స్కూల్నుంచి తిరిగివచ్చి భోజనాలు చేస్తున్నారు. పనిలేకపోతే పది గంటలు, హెచ్చరించకపోతే రెండు గంటలు భోంచేస్తూంటారు వాళ్ళు. బాబీకి పదకొండేళ్ళు. వాడి అక్కకు పన్నెండున్నర.

"అక్కాయ్—నాకు కాలు తిమ్మిరెక్కిందే. వెళ్ళి నువ్వు తలుపు తియ్యి—" అన్నాడు బాబీ.

"నేను తింటున్నది పులుసూ అన్నం. అసహ్యంగా ఇల్లంతా పడుతుంది. అందుకని నువ్వే వెళ్ళు—" అంది పాప.

"అప్పుడే పులుసులోకి వచ్చేస్తున్నానని పెద్ద గొప్ప చేస్తున్నావు కానీ నేను పచ్చడి రెండుసార్లు కలుపుకున్నాను—తెలుసా?" అన్నాడు బాబీ.

పిల్లలు తండ్రివచ్చిన మాట మరచి గొడవలో పడ్డారు. రాజారావు మళ్ళీ తలుపుతట్టాడు.

"బాబీ—వెళ్ళి తలుపు తీశావా?" అంది వసుంధర.

"చూడమ్మా—అక్కను వెళ్ళి తీయమంటే తీయడంలేదు...." అన్నాడు బాబీ.

"అది వాడి పని. నేనెందుకు చేయాలి?" అంది పాప.

"పాపా—నువ్వెళ్ళి తలుపు తియ్యి—" అంది వసుంధర.

"ఏం—తమ్ముడు వెళ్ళి తియ్యొచ్చుగా—" అంది పాప ఉక్రోషంగా.

"అది నీ పని—నేనెందుకు చెయ్యాలి?" అన్నాడు బాబీ.

ఈలోగా రాజారావు మూడోసారి తలుపు తట్టాడు.

అంత త్వరగా భర్త కంటపడకూడదనుకున్న వసుంధర ఇంక పిల్లలతో లాభంలేదని తనే వెళ్ళి తలుపు తీసింది.

"తలుపు తీయడానికింత ఆలస్యమా?" అన్నాడు రాజారావు కోపంగా.

"పాలవాడనుకుని గిన్ని కడుగుతున్నాను—" అంది వసుంధర.

"పాలవాడొచ్చేది పొద్దున్న. సాయంత్రం కాదుగదా?"

"మనమింకా సాయంత్రంలోనే ఉన్నామూ—నా కప్పుడే పొద్దుగడిచి పొద్దు పొడిచినట్లుంది—" అంది వసుంధర.

"నేనేమీ అంత ఆలస్యం చేయలేదు—" అన్నాడు రాజారావు.

"అసలాలస్యమెందుకయింది?"

"బాగుంది—ఆఫీసన్నాక ఓ రోజటూ యిటూ అవుతూంటుంది. అదీ తప్పే?" అన్నాడు రాజారావు.

"ఆలస్యమైతే మీరు నాకు ముందుగా చెబుతారు—" అంది వసుంధర.

"తెలిస్తే ఎందుకు చెప్పను?"

"నేను మాత్రం ఏమన్నాను? ఆలస్య మెందుకయిందో చెప్పండి అన్నాను— అంతేకదా—" అంది వసుంధర.

"ఏం—కాస్త ఆలస్యమైతే ఏమయింది?"

"నేను మీకోసం అలా బాల్కనీలో కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తూ కూర్చున్నాను - తెలుసా?"

"చూశానులే!" అన్నాడు రాజారావు.

"అలా వెటకారం చేయక్కర్లేదు. బాల్కనీలో ఎదురు చూసి చూసి చివరకు ఇంట్లోకి వచ్చేశాను—" అంది వసుంధర.

"ఇంతకీ ఏమంటావ్?"

"ఆలస్యమెందుకయింది?"

"ఏం—నువ్వు చేసిన టిఫిన్ చల్లారి పోయిందా?"

రాజారావుకింటికిరాగానే టిఫిన్ కావాలి

కాని వసుంధర తేరాల్లేవి టీకొట్టువాడిలా మనిషిని చూస్తే కానీ టిఫిన్ చేయదు. ఈ విషయమ్మీద రోజూ ఇద్దరూ గొడవ పడుతుంటారు.

"టిఫిన్ చేస్తున్నాగా?" అంటుంది వసుంధర.

"చేసి ఉంచొచ్చుగా—" అంటాడు రాజారావు.

"వేడివేడిగా ఉండక్కర్లేదు. రెడీగా ఉండడమే నాక్కావాలి!"

రాజారావు ఇలా అంటాడని వసుంధరకు తెలుసు. కానీ ఆ రోజు కూడా ఆమె టిఫిన్ చేయలేదు.

"టిఫిన్‌కీ ఆలస్యానికి సంబంధ మేమిటి?"

"నేనింటికి వచ్చుదాకా స్తే ఏం? టిఫినేమీ చల్లారిపోదుగా!"


"ఇంగో - ఇప్పుడే టిఫిన్ చేస్తున్నాను" అని వసుంధర వంటింట్లోకి వెళ్ళింది రాజారావు పడకగదిలో మంచం మీద వాల న్యూస్‌పేపరు తీశాడు.

వసుంధర కోపం పెరుగుతోంది రాజారావు ఆలస్యంగా వచ్చాడు ఇంటికి. అందుకు కారణం చెప్పలేదు. పైగా టిఫినేమి చల్లారిపోదుగా అంటూ వెటకారం చేశాడు. ... టిఫిన్‌కి నమే ఇంటికి వస్తా..."

...లేగ పోతే - వెళ్ళి తిన్న ... రాజారావు ...

ఆతడు ఇంటింట్లోకి వస్తాడు. ఆతడాఫీసు ... చెబితే ఆమె ఆడవాళ్ళ ... చెబుతుంది ఒక్కర్తి వంటింట్లో ఉండి టిఫిన్ చేయాలంటే ఆమెకు చిరాకు.

వసుంధర పెనం మీద దోసెలు వేస్తోంది. దోసెలను మించి వేగిపోతోంది ఆమె మనసు.




ఆమె దోసెలు వేయడమయ్యేసరికి పిల్లలిద్దరి భోజనాలూ అయ్యాయి. కంచాలు వాష్‌బేసిన్లో వేయడానికి వంటింట్లోకి వచ్చింది పాప.

"ఇదిగో-ఈ దోసెలు పట్టుకెళ్ళి మీ నాన్నగారి కివ్వు-" అంది వసుంధర కూతురితో.

"నువ్వే ఇయ్యమ్మా - నువ్విస్తేనే నాన్నగారికిష్టం-" అంది పాప.

"నే నివ్వను. నాకు నాన్నగారిమీద కోపం వచ్చింది-" అంది వసుంధర.

పాపకళ్ళు పెద్దవయ్యాయి. వెంటనే-"తమ్ముడూ!" అని పిలిచింది.

వాడు పరుగున రాగానే వాడితో-"ఒరేయ్ అమ్మకు నాన్నగారిమీద కోపం వచ్చిందిరోయ్-" అంది.

బాబీ కళ్ళుకూడా పెద్దవయ్యాయి.

బాబీ, పాప అస్తమానం దెబ్బలాడుకుంటుంటారు. చిన్నపిల్లలిలా దెబ్బలాడుకోవాడదని ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళు మారరంటే ఏం. వాళ్ళెప్పుడైనా దెబ్బలాట మానితే అందుక్కారణం తల్లీ తండ్రీ వేసే శిక్ష భరించలేకపోవడమే. అలాగే జామా కలిపండ్రులకు శిక్షవేసే అవకాశం రావాలని వాళ్ళు కోరుకుంటున్నారు. అంతేకాకుండా పెద్దవాళ్ళకోపంవచ్చినపుడు సినిమాల్లో చిన్నపిల్లల్లా వాళ్ళ మధ్య సామరస్యం కుదర్చాలని వాళ్ళకుంటుంది.

బాబీ, పాప ఒకరికొకరు సైగ చేసుకున్నారు.

బాబీవెళ్ళి తండ్రికి టిఫినిచ్చి-"అమ్మకు మీ మీద కోపం వచ్చిందిట-" అని చెప్పాడు.

"అమ్మ బంగారుతల్లి. అనవసరంగా మీకులా కోపగించుకోదు-" అన్నాడు

రాజారావు భార్యకు వినపడేలా కాస్త గట్టిగా

"అనేవన్నీ అనేసి-బంగారుతల్లి అంటే కోపం పోతుందా?" అని వసుంధర గొణుక్కుంది పాప అది విని వెంటనే తండ్రిదగ్గరకు వెళ్ళి- "అవే మాటలన్నీ అనేసి బంగారుతల్లి అంటే అమ్మకు కోపం పోతుందనుకున్నారా?" అని గట్టిగా మందలించింది తండ్రిని.

రాజారావుకు కూతురి మాటలు వింటూంటే ముచ్చట వేసింది -"అమ్మకు కోపం పోకపోతే నాకు టిఫెనెలా వస్తుంది?" అన్నాడు

బాబి తల్లివద్దకు వెళ్ళి- "అమ్మా! నువ్వు లేనిదే నాన్నగారికి టిఫన్ వడ్డించవుట, పాపం తినకుండా కూర్చున్నారు రా అమ్మా!" అన్నాడు

వసుంధరకు కొడుకును చూస్తే ముచ్చటేసినా- "నేను రాను-" అంది కానీ తండ్రిచేత క్షమార్పణ చెప్పిస్తానని బలవంతంగా తల్లిని అక్కడ్నించి కదిపాడు బాబి

"నేనిక్కడ నిలబడతాను మీ నాన్నగారిని టిఫిన్ తినమను-" అంది వసుంధర పాపతో.

"నీతో చెవితో ఎందుకు తింటాను? నాతో చెప్పమను-" అన్నాడు రాజారావు

"అమ్మ మీతో చెప్పదు మీరు అమ్మకెందుకో కోపం తెప్పించారి-" అంది పాప

"కోపం నేను తెప్పించలేదు. అమ్మ మీతో విసిగిపోయి అదంతా నామీద చూపిస్తుంది-" అన్నాడు రాజారావు

భర్త ఇలా తెలివిగా నేరాన్ని పిల్లల మీదకు తోసేయడం వసుంధరకు నచ్చలేదు లేదన్నా అని ఆప్యాయంగా వాళ్ళను దగ్గరగా తీసుకోవాలనుకుంది. కానీ అలా చేస్తే వాళ్ళు మొండికేసిపోతారని భయపడింది

"అవునా అమ్మా!" అంది పాప

"ఊఁ" అంది వసుంధర అయిష్టంగానే భర్త సమయస్ఫూర్తి నామె మనసులో తిట్టుకుంది

రాజారావామెవంక కృతజ్ఞతగా చూశాడు అదామెకు నచ్చలేదు

"ఈవేళ చూడండి అమ్మ మెచ్చుకునేలా పనిచేస్తాం-" అన్నారు పిల్లలు

అంతే-వాళ్ళు వసుంధరనింక ఏ పనీ చెయ్యనివ్వలేదు

పాప వంట బాబి సాయం

ప్రతిదానికీ పాప తల్లి నడగాలి అడుగుతూంటే ఒకోసారి వసుంధరకు చిరాకూడా వచ్చేది కానీ పని చేస్తున్నా కూడా తిడుతున్నారని ఏడుస్తారని ఊరుకుంది

కూరలోకి పాళ్ళన్నీ వసుంధరే తీసి పాప చేతికి అందించింది కారం తనే కొట్టి చివర్లో పాపనోసారి కొట్టనిచ్చింది ముక్కలు తనే తరిగి పాపను నీళ్ళలో వెయ్యమంది




పిల్లలిద్దరూ పూర్తిగా తల్లి సాయం తీసుకుంటూ ఆమె సాయంలేకుండానే అన్ని పనులూ తమే స్వయంగా చేస్తున్నామన్న భ్రమలో ఉన్నారు. వాళ్ళకా భ్రమ కలిగించడంకోసం వసుంధర మామూలు కంటే ఎక్కువ శ్రమపడింది.

వంట పూర్తయ్యే సమయానికి వాళ్ళింటికి రవి వచ్చాడు. రవి రాజారావు స్నేహితుడు. ఏదో విషయం అడగడానికి అతడు వచ్చాడు.

“ఉండండి_టీ కలుపుతాను_” అంది వసుంధర అతడు వెళ్ళిపోబోతూంటే.

“టీ మమ్మీ కలపడానికి వీల్లేదు_” అంది పాప వంటింట్లో అడుగుపెట్టిన తల్లితో.

వసుంధర గిన్నెలో నీళ్ళుపోస్తే అవి పారబోసి అన్నే నీళ్ళు పోసింది పాప. టీపొడి తల్లి వేరే కాగితంలో పోసి ఇస్తే అది తను నీళ్ళలో వేసింది. తల్లి డికాక్షన్ వడపోశాక అవసరం లేకపోయినా తను మళ్ళీ వడపోసింది.

ఇలా టీ ఇవ్వడానికి చాలా ఆలస్యమయింది.

“టీ కోసం చాలా సేపుంచారు_” అన్నాడు రవి.

“ఎలా ఉంది టీ అంకుల్! నేనే పెట్టాను_” అంది పాప.

రవి టీ చప్పరించి_ “చాలా బాగుందమ్మా_” అని మెచ్చుకుని రాజారావుతో_ “ఏమిటండీ_ అప్పుడే మీ అమ్మాయిచేత టీ కలిపించేస్తున్నారా?” అన్నాడు.

“టీ ఏమిటి అంకుల్! ఈ రోజు వంటకూడా నేనే చేశాను_” అంది పాప.

“అక్కకు నేను సాయం చేశాను_” అన్నాడు బాబు.

రాజారావు స్వరం తగ్గించి– "ఆఫీసు నుంచి ఆలస్యంగా వచ్చానని మా ఆవిడక్కాస్త కోపంవస్తే పిల్లలిద్దరూ శాంతి ప్రయత్నాలు ప్రారంభించి వంట వాళ్ళే చేస్తామన్నారు–" అంటూ క్లుప్తంగా జరిగింది చెప్పాడు

రవి వెంటనే– "మీ దగ్గర్నుంచి నేను చాలా నేర్చుకోవాలి నాక్కోపంవచ్చినా మా ఆవిడక్కోపం వచ్చినా పిల్లల్ని చూస్తే మరింత రెచ్చిపోతాం!" అన్నాడు

రాజారావు నవ్వి– "మీరేనేమిటి– మేమైనా రెంతే! నిజంగా కోపంవచ్చినప్పుడు వాళ్ళం మాట్లాడినా అప్పుడప్పుడు పడిపోతాయి ఈరోజు సరదాకు ఉత్తుత్తిగా కోపగించుకున్నాం కదా అని వాళ్ళను ఉడికించాం– అంతే!" అన్నాడు

రవి వెళ్ళిపోయాక– "ఆయనతో నాది ఉత్తుత్త కోపమని ఎందుకన్నారూ?" అంది వసుంధర

"పోనీ నిజంకోపమే అనుకో–ఇప్పుడు పోయిందిగా?" అన్నాడు రాజారావు

"అప్పుడే ఎందుకు పోతుంది?" అంది వసుంధర కోపాన్ని నటిస్తూ

అది చూసి– "ఏయ్– అమ్మకోపం ఇంకా పోలేదుట, బాబీ – రేపు కూడా మనమే వంటచేసి అమ్మను సంతోషపెడదాం–" అంది పాప

వసుంధరకు అది సహాయంలా కాక బెదిరింపులా ధ్వనించడంతో– "అబ్బే– నాకేం కోపంలేదు–" అంది

ఆ తర్వాతనుంచి తనకెప్పుడైనా కోపం వచ్చినా పిల్లలకు తెలియనిచ్చేది కాదు వసుంధర

"పిల్లలు పనుల్లో సాయంచేస్తే ఏ అమ్మకూ ఎప్పుడూ కోపం రాదు–" అని రాజారావు చెప్పినప్పుడు బాబీ, పాప అందులోని వ్యంగ్యం తెలియక అదేదో తమ ప్రతాపమేననుకుని మహా గర్వపడిపోయారు

